www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 7 మార్చి 2024 5 ఏలూరు

శివారు భూములకు సాగునీరందించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దాళ్వా శివారు ప్రాంత భూములకు సాగునీరందించి పంటలు కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అన్నే భవనంలో సాగునీటి సమస్యపై ఆయన మాట్లాడారు. దెందులూరు, ఏలూరు మండలాల్లో కొవ్వలి, పాలగూడెం తదితర గ్రామాల్లో శివారు ప్రాంత భూములకు సాగు నీరందక రైతులు, కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి డెల్టాకు సాగునీరిచ్చే ఏలూరు కాలువలో నాచు, గుర్రపు డెక్క తొలగించకపోవడంతో నీరు పారుదల లేక శివారు ప్రాంత భూములకు సాగునీటి కొరత ఏర్పడుతోందన్నారు. పొట్టదశకు చేరుకున్న వరి పొలాలకు నీరు ఎక్కువ అవసరమని, ఈ దశలో పంట ఎండిపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి డెల్టా శివారు ప్రాంత భూములకు సాగునీరందించి పంటలను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



కార్పొరేషన్లు కకావికలం..!

బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ కార్పొరేషన్లు నిర్వీర్యం

ఐదేళ్లలో ఉపాధి రుణాలకు పూర్తిగా తిలోదకాలు

సంక్షేమ పథకాలకిచ్చే సొమ్ము సామాజిక తరగతుల వారీగా ప్రభుత్వం లెక్క

కార్పొరేషన్ల రుణాలతో గతంలో ఎంతోమందికి జీవనోపాధి

ఎన్నికల తరుణంలో కార్పొరేషన్ల పనితీరుపై తీవ్ర చర్చ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వెనుబడిన తరగతులకు అండగా నిలవాల్సిన కార్పొరేషన్లు నిర్వీర్యమైపోయాయనే ఆవేదన అందరిలోనూ వ్యక్తమవుతోంది. గడిచిన ఐదేళ్లలో కార్పొరేషన్ల ద్వారా ఇచ్చే ఉపాధి రుణాలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు తీరని నష్టం జరిగింది. సంక్షేమ పథకాల సొమ్మునే సామాజిక తరగతులవారీగా ప్రభుత్వం లెక్కలు చెప్పడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు 40 లక్షల జనాభా ఉన్నారు. వీరిలో బిసి జనాభా దాదాపు 37 శాతం వరకూ ఉండగా, ఎస్‌సి జనాభా 20.6 శాతం, ఎస్‌టి జనాభా 2.8 శాతం, ముస్లిం 2.19, క్రిస్టియన్ జనాభా 2.77 శాతం ఉన్నారు. గత ప్రభుత్వాల పాలనలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ కార్పొరేషన్ల నుంచి ఆయా తరగతుల ప్రజలకు పెద్దఎత్తున ఉపాధి రుణాలు అందించేవారు. రూ.రెండు లక్షల రుణం అందిస్తే రూ.లక్ష సబ్సిడీని ప్రభుత్వం ఇచ్చేది. రూ.లక్ష రుణం ఇస్తే రూ.50 వేలు సబ్సిడీ వర్తించేది. రుణం తీసుకున్న లబ్ధిదారులు కచ్చితంగా ఏదోక ఉపాధి పొందుతున్నట్లు చూపించాల్సి ఉండేది. కిరాణా దుకాణాలు, పాడి పరిశ్రమ, వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేసుకుని కార్పొరేషన్ల రుణాలతో ఎన్నో కుటుంబాలు ఉపాధి పొందేవి. ఇవికాకుండా రూ.20 లక్షల ఖరీదు చేసే కార్లను సైతం కార్పొరేషన్ల ద్వారా అందించేవారు. బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చేవారు. కారు నడుపుకుంటూ ప్రతినెలా బ్యాంకులకు వాయిదాలు చెల్లిస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. కార్పొరేషన్ల రుణ వితరణలో ప్రత్యేక విభాగం నిరంతరం పనిచేసేది. గడిచిన టిడిపి ప్రభుత్వ హయాంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు కార్పొరేషన్ల ద్వారా పెద్దఎత్తున రుణాలు మంజూరు చేసిన ప రిస్థితి ఉంది. అప్పట్లో కార్పొరేషన్ల ద్వారా కార్లు పొంది ఇప్పటికీ ఉపాధి పొందుతున్న కుటుంబాలు ఉన్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ఇదే ఒరవడి కొనసాగింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్పొరేషన్ల పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 56 కార్పొరేషన్లుగా విస్తరించి ఛైర్మన్లను ప్రకటించినప్పటికీ జనానికి ఉపయోగపడని పరిస్థితి ఉంది. గడిచిన ఐదేళ్లలో కార్పొరేషన్ల ద్వారా ఏఒక్క కుటుంబానికీ ఉపాధి లభించని పరిస్థితి ఏర్పడింది. దీంతో జిల్లాలో 60 శాతానికిపైగా ఉన్న వెనుకబడిన సామాజిక తరగతుల ప్రజానీకానికి స్వయం ఉపాధి అవకాశాలు పూర్తిగా కనుమరుగయ్యాయి. అందరికీ అందించే అమ్మఒడి, చేయూత, పెన్షన్లు వంటి పథకాల సొమ్మును ఆయా సామాజిక తరగతులకు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం లెక్కలు చూపించడంపై అంతా మండిపడుతున్నారు. సంక్షేమ పథకాలకు ఇచ్చిన సొమ్ముకు, కార్పొరేషన్ల రుణాలకు ఏవిధంగా పోలిక పెడతారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ల ద్వారా రుణాలందిస్తే చదువుకున్న ఎంతోమందికి ఉపాధి లభించి జీవితంలో నిలదొక్కుకునే వారమని, అటువంటి పరిస్థితి లేకుండా పోయిందని అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాలేవీ ఈ విధంగా చేయలేదనే చర్చ నడుస్తోంది. ఎన్నికల తరుణంలో వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ల అంశం చర్చనీయాంశంగా మారింది. స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడంతో వెనుకబడిన తరగతుల ప్రజానీకానికి తీవ్ర నష్టం జరిగిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

కొత్తూరు నిర్వాసితులకు ఇళ్లు కేటాయించండి

సిపిఎం ఆధ్వర్యాన ఐటిడిఎ వద్ద ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

కుక్కునూరు మండలం మర్రిపాడులో కొత్తూరు నిర్వాసితులకు ఇళ్లు కేటాయించి అప్పగించాలని సిపిఎం కుక్కునూరు మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సిపిఎం కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యాన కొత్తూరు గ్రామ నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కెఆర్‌పురం ఐటిడిఎ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పిఒ సూర్యతేజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వం పోలవరం ముంపు పేరుతో కుక్కునూరు మండలంలో అభివృద్ధిని పూర్తిగా నిలిపివేశారని విమర్శించారు. కనీసం మండలంలో పరిష్కరించగలిగే సమస్యలను సైతం ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. మాధవరం పంచాయతీ కొత్తూరు గ్రామంలో దాదాపు 60 కుటుంబాలు నివాసముంటున్నాయని, ఒక్కరికీ సరైన ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మర్రిపాడు నిర్వాసితుల కాలనీలో వీరి కోసం నిర్మించిన ఇళ్లకు విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసి నిర్వాసితులకు అప్పగించాలని కోరారు. లేదంటే కొత్తూరులోనే వారికి ఇళ్లు నిర్మించాలన్నారు. కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా మండలం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకుని పరిహారం చెల్లించాలని,

నినదిస్తున్న గిరిజనులు

సిఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.10 లక్షలు ఇవ్వాలని నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో నేతలు యర్రం సాయికిరణ్, కొత్తూరు నిర్వాసితులు ఊకె ముత్తయ్య, సోడే సత్యవతి, మిడియం తిరుపతమ్మ, మౌనిక, కొండ్రు బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానాలకు అరకొర నిధులు

కమ్యూనిటీ హాళ్లకు అడ్డదిడ్డంగా స్థలాల కేటాయింపు

దద్దరిల్లిన నగర పాలక కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు నగరంలో శ్మశానాలకు అరకొరగా నిధుల కేటాయింపు, మూడు కమ్యూనిటీ హాళ్లకు స్థలాల కేటాయింపుపై ఏలూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల ఆరోపణ, ప్రత్యారోపణలతో సమావేశం దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చలో టిడిపి సభ్యులు, ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికార పక్ష సభ్యులు ప్రత్యారోపణలకు దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకపక్క ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నా అధికారపక్షం మాత్రం తాము అనుకున్నట్టుగానే ఏకపక్షంగా బడ్జెట్‌ను, అజెండాలోని 20 అంశాలను ఆమోదించుకోవడం విశేషం. బడ్జెట్‌పై చర్చలో 12వ డివిజన్ కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో అనేక శ్మశానాలు అభివృద్ధికి నోచుకోలేదని, వాటికి బడ్జెట్‌లో కేవలం రూ.50 లక్షలు మాత్రమే కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. వెంకన్న చెరువు అభివృద్ధి కోసమే రూ.కోటి వరకు ఖర్చవుతుందని, అశోక్‌నగర్ శ్మశాన వాటికను ధ్వంసం చేసి సంవత్సరాలు గడుస్తున్నా అతీగతీ లేదన్నారు. ఇలాంటి అభివృద్ధి కాని శ్మశాన వాటికలు ఎన్నో ఉన్నా రూ.50 లక్షలే కేటాయించి చేతులు దులుపుకోవడం పాలకవర్గ చేతగానితనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. దీనిపై కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు మాట్లాడుతూ నగరంలో ప్రాధాన్యతలు తమకు తెలుసని, ప్రతిపక్ష సభ్యులతో చెప్పించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. నగరంలో అన్ని శ్మశాన వాటికలను అభివృద్ధి చేస్తామని, అవసరమైతే అదనపు నిధులు అందిస్తామన్నారు. బడ్జెట్లో కేటాయించకుండా నిధులెలా వస్తాయని, ఇది చేతగాని పాలకవర్గం అంటూ మరో కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరావు, టిడిపి కార్పొరేటర్లు పృథ్వీ శారద, తంగిరాల అరుణ, వందనాల దుర్గాభవాని ఆరోపించారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన మీకు బడ్జెట్ అంశాలపై మాట్లాడే అర్హత లేదని డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్‌బాబు, గుడిదేశి శ్రీనివాస్ ఉమామ హేశ్వరరావుపై ప్రతిదాడికి దిగారు. దీనిపై కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్ తదితరుల మధ్య వాగ్వివాదం, ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది.

మాట్లాడుతున్న మేయర్ నూర్జహాన్

స్థలాల కేటాయింపు చట్ట విరుద్ధం

అజెండాలోని 7, 15, 17 అంశాల ఆమోదం సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మరోసారి వాగ్వివాదం చోటుచేసుకుంది. ఏలూరులో తూర్పు కాపులు, వైశ్యులు, విశ్వ బ్రాహ్మణులకు ఓపెన్ స్థలాలను కేటాయించకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నా స్థలాలు ఎలా కేటాయిస్తారని ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన పప్పు ఉమామహేశ్వరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి గుడిదేసి శ్రీనివాస్, సుధీర్‌బాబు, మున్నుల జాన్‌గురునాథ్ ప్రతిస్పందిస్తూ జెండాలు మార్చే మీకు మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు మాటాడుతూ ఎంఎల్ఎ సూచన మేరకు స్థలాలను కేటాయించామని, ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రెండు రోజుల్లో వాటికి భూమి పూజ చేస్తామని, సత్తా ఉంటే ఆపాలని సవాల్ విసిరారు. దీనిపై సభలో తీవ్ర రభస జరిగింది. సభ్యుల వాగ్వివాదాల నడుమ సమావేశం ముగించారు. సమావేశానికి మేయర్ షేక్ నూర్జహాన్ అధ్యక్షత వహించారు. కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంచనాలు ఆకాశంలో.. ఆదాయం అంతంత మాత్రమే

రూ.243.84 కోట్లతో నగరపాలక సంస్థ బడ్జెట్‌కు ఆమోదం

ఏలూరు నగరపాలక సంస్థ 2024-2025 సంవత్సరానికిగాను బడ్జెట్ రూ.243.84 కోట్లుగా ప్రతిపాదించింది. రూ.233.52 కోట్లు ఖర్చు ఉంటుందని అంచనా వేసింది. 2023-24 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాల ముగింపు నిల్వ రూ.46.39 కోట్లను 2024-25 సంవత్సరానికి బడ్జెట్ ప్రారంభ నిల్వగా చూపారు. బడ్జెట్లో వివిధ పద్దుల కింద రూ.197.44 కోట్లు సమకూరగలవని అంచనా వేశారు. ప్రారంభ నిల్వతో కలిపి మొత్తం రూ.243.84 కోట్లు అంచనా వేసి ప్రతిపాదించారు. ఖర్చులుపోను రూ.10.31 కోట్లు ముగింపు నిల్వగా చూపారు.

సాధారణ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్

ఓటర్ల జాబితాలో మార్పుల క్లెయిమ్‌లను రెండు రోజుల్లో పరిష్కరించాలి

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

ఓటర్ల జాబితాలో మార్పుల క్లెయిమ్‌లను రెండు రోజుల్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తహాశీల్దార్లతో ఆయన బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నందున, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు దరఖాస్తులను రెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలని, అధికారులంతా ఎన్నికల నిర్వహణపై పూర్తి సన్నద్ధతతో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, వాటిలో కనీస సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాము సందర్శించిన పోలింగ్ కేంద్రాల జాబితా వివరాలను సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

పోస్టల్ బ్యాలెట్‌ల ముద్రణ పూర్తి చేసి, ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు సంబంధిత శాఖల అధికారుల ద్వారా పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఆర్ఒ డి.పుష్పమణి, జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.కాశీవిశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

బిజెపి విధానాలను తిప్పికొట్టడమే ప్రథమ కర్తవ్యం

మహిళలకు ఐద్వా నేతల పిలుపు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దేశంలో మళ్లీ మనువాదాన్ని తీసుకురావాలని చూస్తున్న బిజెపి విధానాలను తిప్పికొట్టడమే మహిళల ప్రథమ కర్తవ్యమని ఐద్వా నేతలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అన్నే భవనంలో 'మహిళలు సమానత్వం' అనే అంశంపై సదస్సు ఐద్వా నగర కార్యదర్శి పి.వెంకటరమణ అధ్యక్షత నిర్వహించారు. సదస్సులో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.హైమావతి, ఎ.శ్యామలారాణి, జిల్లా నాయకులు జె.హరీషాదుర్గ మాట్లాడుతూ దేశంలో సనాతన ఆచారాల పేరుతో మహిళలను మళ్లీ వివక్షకు గురి చేసే మనువాద

నినదిస్తున్న మహిళలు

పాలనను తీసుకురావడానికి ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వం అనేది కుటుంబంలో మగ పిల్లల పెంపకం దగ్గర నుండి ప్రారంభం కావాలన్నారు. ఎన్నికల కోసమే ఇటీవల పార్లమెంట్లో 33 శాతం రిజర్వేషన్లు ప్రకటించారన్నారు. అయితే 2029 తర్వాత అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళ బిల్లు పట్ల బిజెపి చిత్తశుద్ధి ఇక్కడే తెలిసిపోతుందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి, దానికి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు పి.కిషోర్ మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారానికి పోరాటాలకు అంతా ప్రతినబూనాలన్నారు. సదస్సులో ఐద్వా నేతలు సిహెచ్.రాజ్యలక్ష్మి, సామాజిక కార్యకర్త ప్రభాఎస్‌కె గుల్సన్ ఆరా తదితరులు మాట్లాడగా పి.ఉషారాణి, ఎస్‌కె.సైదాని, స్వర్ణలత, వెంకటరమణ, కనకదుర్గ, ఇందిర, సరళ తదితరులు పాల్గొన్నారు.

పెత్తందారుల పెత్తనం ఇంకెంతకాలం

శిలాఫలకంలో ఫొటో కన్పించకుండా గీకేయడంపై ఎంఎల్ఎ ఎలిజా అసహనం

ప్రజాశక్తి - చింతలపూడి

పెత్తందారుల వ్యవస్థకు, పెత్తనానికి ఇంకా ఎంతకాలం అణిగిమనిగి ఉండాలని ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజా అసహనం వ్యక్తం చేశారు. లింగపాలెం మండలం ఆశన్నగూడెంలో సర్పంచి పానుగంటి పద్మజ, కుప్పల రామకృష్ణ ఆధ్వర్యంలో నూతన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎలిజా మాట్లాడుతూ తమను ఇంకా ఎన్నిసార్లు అవమానిస్తారని, ఈ అవమానాలు ఇంకెంతకాలం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవ శిలాఫలకంపై తన ఫొటోను గీకేశారని, ఇటువంటి చర్యలను ఏమనాలని ప్రశ్నించారు. ఇలా ఎందుకు చేస్తున్నారని, ఇదేమైనా ఆయన సొంత ఆస్తా అని వ్యాఖ్యలు చేశారు. ఈ విధానం సరికాదని మండిపడ్డారు. ఇప్పటికైనా పార్టీ పెద్దలు చింతలపూడి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో దృష్టి పెట్టాలని కోరారు. ఇటువంటి చర్యలను అరికట్టకపోతే ముందుముందు పార్టీ విషయంలో ఏం జరుగుతుందో అంతా ఊహించుకోవాలని కోరారు. తన వెనుక ఉన్న ఎంపిటిసిలను సర్పంచులను, పార్టీ పెద్దలను, ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. దీనిపై పార్టీ అధిష్టానం ఒకసారి ఆలోచించాలని కోరారు. అనంతరం యడపల్లి సర్పంచి కట్టుబోయిన రమేష్ మాట్లాడుతూ ప్రొటోకాల్ పాటించకుండా, తనను అవమానించారని, కనీస సమాచారం ఇవ్వకుండా, సచివాలయం ప్రారంభోత్సవం, రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ దగ్గరుండి ఈ విధంగా చేయించడం బాధాకరమన్నారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయపరంగా తాను ముందుకెళ్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రిస్టియన్ ఉపాధ్యక్షులు పండు జగదీష్, ధర్మాజీగూడెం సర్పంచి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగిన టెట్ పరీక్షలు

ఏలూరు సిటీ :జిల్లా కేంద్రమైన ఏలూరులో టెట్ పరీక్షలు బుధవారం తొమ్మిదో రోజు కొనసాగాయి. సిఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, సిద్ధార్థ క్వెస్ట్ కాలేజ్, ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహించిన పరీక్షల్లో ఉదయం పరీక్షకు 365 మంది హాజరు కావాల్సి ఉండగా 333 మంది హాజరయ్యారు. 32 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 365 మందికిగాను 322 మంది హాజరయ్యారు. 43 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఇఒ అబ్రహం తెలిపారు.

మిచౌంగ్ పంట నష్ట పరిహారం విడుదల

24,679 మంది రైతులకు రూ.20.19 కోట్లు పెట్టుబడి రాయితీ

కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో గత డిసెంబర్‌లో మిచౌంగ్ తుపాను కారణంగా పంట నష్టపోయిన 24,679 మంది రైతులకు రూ.20.19 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో బటన్ నొక్కి మిచౌంగ్ తుపాన్ పంట నష్టపరిహారం నిధులు విడుదల చేశారు. ఏలూరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్‌తోపాటు చింతలపూడి ఎంఎల్ఎ విఆర్.ఎలిజా, వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్‌భాషా, ఉద్యాన శాఖ డిడి రామ్మోహన్, రైతులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం



నమూనా చెక్కు అందిస్తున్న కలెక్టర్

నమూనా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో మిచౌంగ్ తుపాన్ వల్ల 13,178 హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం జరిగిందన్నారు. దీనికిగాను ఇన్‌పుట్ సబ్సిడీ కింద జిల్లాలో 24,679 మంది రైతులకు రూ.20.19 కోట్ల పెట్టుబడి రాయితీని రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. మిర్చి, అరటి, ఇతర ఉద్యాన పంటలు 1309 ఎకరాల్లో దెబ్బతినగా అందుకు సంబంధించి 1,309 మంది రైతులకు రూ.101.48 లక్షలు పెట్టుబడి రాయతీగా అందించారన్నారు.

సైబర్ నేరాల అదుపునకు సహకరించాలి

ఏలూరు రేంజ్ డిఐజి అశోక్‌కుమార్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

సైబర్ నేరాలను అదుపు చేయడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఏలూరు రేంజ్ డిఐజి అశోక్‌కుమార్ తెలిపారు. నగరంలోని డిఐజి కార్యాలయంలో బుధవారం సైబర్ నేరాల నివారణకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎస్‌పి మేరీప్రశాంతితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ప్రకటనల ద్వారా సైబర్ నేరగాళ్లు తమ కార్యాలపాలు సాగిస్తూ ఉచ్చు బిగిస్తున్నారన్నారు. ఆన్‌లైన్‌లో ఉద్యోగాల పేరుతో వచ్చే ప్రకటనల లింకులను ఉపయోగించరాదని ఆయన సూచించారు. మరోపక్క మీరు ఖాళీ సమయాల్లో డబ్బు సంపాదించవచ్చని వచ్చే ప్రకటనలు కూడా నమ్మవద్దని

పోస్టర్ ఆవిష్కరించిన డిఐజి, ఎస్‌పి

కోరారు. కొందరు నేరగాళ్లు ప్రత్యేకంగా నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని మోసాలు చేస్తున్నారన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి మోసపోతే వెంటనే సైబర్ క్రైమ్ సెల్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు డిఎస్‌పి శ్రీనివాసులు, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఎస్ఐ మధు వెంకటరావు పాల్గొన్నారు.

సంతకాల ఫోర్జరీ విషయంలో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సంతకాల ఫోర్జరీ, తప్పుడు రిజిస్ట్రేషన్ల విషయంలో విఆర్ఒలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు ఒక ప్రకటనలో హెచ్చరించారు. పెనుమంట్ర మండలం భట్లమగుటూరు గ్రామంలో ఆరు సెంట్లు భూమిని సరైన డాక్యుమెంట్లు లేకుండా విఆర్ఒ పేరుతో ఫోర్జరీ సర్టిఫికెట్ పెట్టి, పెనుగొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ స్థలంలో భవన నిర్మాణం జరుగుతుంటే స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలిస్తే విఆర్ఒ సంతకం ఫోర్జరీ చేసి సర్టిఫికెట్ సృష్టించినట్లు తేలిందని తెలిపారు. దీనిపై ఆ మండల తహాశీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకూ కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. దీనిపై తమ సంఘం ఆధ్వర్యాన తహాశీల్దార్‌తో మాట్లాడామని, తగు చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. జిల్లా రిజిస్ట్రార్ దృష్టికి తహాశీల్దార్ ద్వారా ఈ విషయాన్ని తీసుకెళ్లి ఆ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరామని పేర్కొన్నారు.

చేపల చెరువులకు నీళ్లు : అడ్డుకున్న అటవీ శాఖ సిబ్బంది

ఏలూరుటౌన్: పైడిచింతపాడులోని కొల్లేరు అభయారణ్య పరిధిలో సుమారు 102 ఎకరాల అటవీ భూమిని చేపల చెరువులుగా మారుస్తున్నారన్న ఫిర్యాదు మేరకు అటవీ సిబ్బంది బుధవారం పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకుని చెరువుల్లోకి నీటిని నింపే ప్రక్రియను అడ్డుకున్నారని, ఈ క్రమంలో గ్రామస్తులు అటవీశాఖ సిబ్బందిని అడ్డుకున్నారని వన్యప్రాణి విభాగం డిఎఫ్ఒ హిమశైలజ తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఎన్‌జిటి ఆదేశాల ప్రకారం చేపల చెరువుల కార్యకలాపాలను ఆపాల్సిందేనని ఆదేశించారన్నారు. దీంతో అటవీ, పోలీసు సిబ్బంది సదరు చెరువు ప్రాంతాన్ని ఖాళీ చేయాలని గ్రామస్తులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. సంప్రదాయ చేపల వేటకు అవకాశం ఉందని, తద్వారా కొల్లేరుకు పూర్వ వైభవం తీసుకురావడానికి సహకరించాలని కోరారు. ఈ మేరకు కొల్లేరు గ్రామాల్లోని పాఠశాలలు, కళాశాలలు, పంచాయతీ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో కొల్లేరులో సంప్రదాయ వేటను ప్రోత్సహించేలా వాల్‌పోస్టర్లు అతికించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

'నాడు-నేడు'లో రూ.441 కోట్లతో పాఠశాలల అభివృద్ధి

ఎపిఇడబ్ల్యుఐడిసి ఛైర్మన్ యనమల నాగార్జున యాదవ్

ప్రజాశక్తి - ఏలూరు

పేద పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్యను ప్రవేశపెట్టి, అధునాతన బోధనా విధానం విద్యార్థులకు కల్పించాలనే ఆలోచన దేశంలోనే ప్రప్రథమంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి చేశారని రాష్ట్ర విద్య, సంక్షేమ, మౌలిక వసతుల, సదుపాయాల కల్పన సంస్థ ఛైర్మన్ (ఎపిఇడబ్ల్యుఐడిసి) యనమల నాగార్జున యాదవ్ తెలిపారు. నాడు-నేడులో అభివృద్ధి చేసిన పాఠశాలల పరిశీలనకు నాగార్జున యాదవ్ బుధవారం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 1469 పాఠశాలల్లో రూ.441 కోట్లు ఖర్చు చేశారన్నారు. సత్రంపాడు, కొవ్వలి, గుండుగొలను, ధర్మాజీగూడెం, నూజివీడులోని హైస్కూళ్లను ఎపిఇడబ్ల్యుఐడిసి బృందం పరిశీలించింది. కార్యక్రమంలో ఇఇ సదాశివరావు, డిఇ కోటేశ్వరరావు, ఎఇ భవాని ప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న నాగార్జున

హోంగార్డు కుటుంబానికి రూ.5.47 లక్షల చెక్కు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

అనారోగ్య కారణలతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి రూ.5.47 లక్షల చెక్కును అందించామని ఎస్‌పి మేరీప్రశాంతి తెలిపారు. హోంగార్డు మధుసూదనరావు అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఈ క్రమంలో హోంగార్డ్ యూనిట్ నుంచి రావాల్సిన రూ.5.47 లక్షల చెక్కును ఎస్‌పి మేరీ ప్రశాంతి మధుసూదనరావు భార్యకు బుధవారం అందించారు.

సొసైటీ సేవలను రైతులు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

మాట్లాడుతున్న పిన్నమనేని చక్రవర్తి

సహకార సంఘం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మక్కినవారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్‌పర్సన్ పిన్నమనేని చక్రవర్తి సూచించారు. స్థానిక సంఘం ఆవరణలో బుధవారం మహాజనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చక్రవర్తి మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతు నేస్తం పథకంలో రూ.3.80 లక్షల రైతులకు అందించినట్లు తెలిపారు. 200 మందికి టొబాకో బోర్డు ద్వారా రుణాలు మంజూరు చేశామన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా బండివారిగూడెం పంచాయతీలో మల్టీపర్పస్ గోడౌన్ ప్రారంభించనున్నామని చెప్పారు. ఈ సమావేశంలో పర్సన్‌లు దాసరి రాంబాబు, మండలపు మూర్తి, సర్పంచి మెతుకుమెల్లి గోపాల్‌రావు, మాజీ అధ్యక్షులు ఆచంట సూర్యనారాయణ, సంఘ ఏరియా రైతులు, పెద్దలు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు సర్కిల్ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిఐ బి.బి.రవికుమార్ తెలిపారు. మండలంలోని అంబర్‌పేట, కురెళ్లగూడెం, లింగంపాడు గ్రామాల్లో ఆయన ఆధ్వర్యంలో భీమడోలు ఎస్ఐ సుధాకర్ భాగస్వామ్యంతో పారా మిలటరీ దళాలు, పోలీసులు, మహిళా పోలీసుల బుధవారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చలపతిరావు, హెడ్ కానిస్టేబుల్ రామచంద్రరావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష

ప్రజాశక్తి - కలిదిండి

కోరుకొల్లు, కలిదిండి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర బోటని, సివిక్స్, మ్యాథ్స్-1ఎ పరీక్షకు 12 గైర్హాజరయ్యారని ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ నంబూరి గోపాలకృష్ణంరాజు తెలిపారు. బుధవారం పరీక్షకు 108 మంది విద్యార్థులకు 96 హాజరవ్వగా 12 గైర్హాజరయ్యారని తెలిపారు.

పాత బస్టాండ్ సుందరీకరణ

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి పాత బస్టాండ్ సుందరీకరణ పనులను నగర పంచాయతీ కమిషనర్ బిజె ఎస్‌పి రాజు పర్యవేక్షించారు. రూ.4 లక్షల 77 వేలతో పాత బస్టాండ్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ బస్టాండ్‌ని త్వరలో అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

ప్రజాశక్తి - చింతలపూడి

విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని టిడిపి చింతలపూడి మండల ఉపాధ్యక్షులు అప్పిరెడ్డి నాగు అన్నారు. మండలంలో కంద్రికగూడెం ఎంపిపి ప్రభుత్వ పాఠశాలకు బుధవారం కీర్తిశేషులు అప్పిరెడ్డి దుర్గారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు అప్పిరెడ్డి రాము, కుటుంబ సభ్యులు బీరువ, భోజనం ప్లేట్స్, గ్లాస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో విద్య అనేది ఎంతో విలువైందని, అందరూ కచ్చితంగా చదువుకోవాలని, చదువు ఒక్కటే సమాజంలో అసమానతలను తొలగిస్తుందని అన్నారు. .

రైతులకు పంట నష్టపరిహారం జమ

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలో మిచౌంగ్ తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేసిందని వ్యవసాయాధికారి ఉషారాణి తెలిపారు. తుపాను కారణంగా 523 ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగు చేసిన 330 మంది రైతులు పంట నష్టపోయినట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు విడుదలైన పంట నష్టపరిహారం రూ.36.20 లక్షలు సిఎం వారి ఖాతాలకు నేరుగా జమ చేశారన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకుల కార్యాలయంలో ఏర్పాటుచేసిన టివి ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు తిలకించారన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రైతులతో మమేకమై సాగు సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారాలను సూచించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు రూపా దేవి, రామలక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

జెట్టిని కలిసిన టైలర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

ఈనెల 6న జెట్టి గురునాథరావు వైసిపిలోకి చేరడంతో జిల్లా టైలర్స్ అసోసియేషన్ తరపున ఆయనను మర్యాదపూర్వకంగా కలిశామని జిల్లా టైలర్స్ అధ్యక్షులు బూసా బాల భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జీడి కంటి రామారావు తెలిపారు. కలిసిన వారిలో నాగేశ్వరావు, దొంతోజు దుర్గారావు, మద్దిపాటి శ్రీను, దేవకబాబురావు ఉన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

నూజివీడు రూరల్ : అన్నవరం గ్రామంలోని జెడ్‌పి హైస్కూలులో విద్యార్థులకు బుధవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు జెడ్‌పి బాలికల హైస్కూల్ హెచ్ఎం సత్యనారాయణ మాట్లాడుతూ బాలికల హైస్కూల్లో ఇంటర్ విద్య కూడా కొనసాగుతుందన్నారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి పదో తరగతిలో ప్రగతి సాధించి తమ పాఠశాలలో ఇంటర్మీడియట్‌కు ప్రవేశం పొందవచ్చన్నారు. బైపిసి, ఎంపిసి కోర్సులు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖ సిబ్బంది నియామకం

నూజివీడు రూరల్ : మండల పరిధిలోని సచివాలయాల్లో 12 మంది పశుసంవర్ధక శాఖ సిబ్బందిని ప్రభుత్వం నియమించినట్లు ఎంపిడిఒ కిరణ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఎప్పటినుంచో సచి వాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో ఇటీవల ప్రభుత్వం నియామకం చేపట్టినట్లు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

బాలికపై పెదనాన్న అత్యాచారయత్నం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

బాలిక (8)పై పెదనాన్న అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఏలూరు నగరంలోని ఓ ప్రాంతానికి చెందిన తల్లిదండ్రులకు కుమార్తె ఉంది. ఆమె తల్లికి అక్క భర్త అయిన వ్యక్తి గతేడాది డిసెంబర్ 25న బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక ఏడుస్తూ తల్లిదండ్రులకు విషయం చెప్పినా ఎటువంటి ఫిర్యాదూ చేయలేదు. అయితే బాలిక తల్లిదండ్రుల బంధువులు మంగళవారం రాత్రి నగరానికి వచ్చారు. ఆ సందర్భంలో విషయం తెలిసి వారు బాలిక పెదనాన్నను నిలదీశారు. అనంతరం తల్లిదండ్రులు దిశ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దిశ ఎస్ఐ క్రాంతిప్రియ ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో వృద్ధుడు..

వృద్ధుడు బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. ఏలూరు రూరల్ ఎస్ఐ రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని ఓ ప్రాంతానికి చెందిన కూలీ పనులు చేసుకునే దంపతులకు 14 ఏళ్ల బుద్ధిమాంద్యం కలిగిన కుమార్తె ఉంది. ఆ బాలిక బుధవారం సాయంత్రం పక్కన ఉన్న ఇంటికి ఆడుకోవడానికి వెళ్లింది. ఇదే సమయంలో ఆ ఇంట్లో ఉండే 70 ఏళ్ల వృద్ధుడు బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వృద్ధుడిని ఏలూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వృద్ధుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

బలివే ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

రెండు లక్షల వరకు యాత్రికులు వస్తారని అంచనా

అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్న ఆలయ అధికారులు

ప్రజాశక్తి - ముసునూరు

ఈ నెల 7, 8, 9, 10వ తేదీల్లో జరిగే బలివే ఉత్సవాల నిర్వహణకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలకు రెండు తెలుగురాష్ట్రాల నుంచి సుమారు రెండు రెండు లక్షల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దక్షిణ కాశీగా బలివేలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధి గాంచింది. ప్రతి ఏడాది శివరాత్రికి ఘనంగా కళ్యాణ ఉత్సవాలు నిర్వహిస్తారు.

తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లా సరిహద్దు గ్రామాల నుంచి, ఆంధ్ర రాష్ట్రం ఏలూరు, ఎన్‌టిఆర్, కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల నుంచి సుమారు రెండు లక్షలకు పైగా యాత్రికులు వస్తారని అంచనా. అధికారులు మూడు విభాగాలుగా నూజివీడు, ఏలూరు, సత్తుపల్లి ఆర్‌టిసి డిపోల నుండి బస్సులు ఏర్పాట్లు చేశారు.

ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

ఏలూరు జిల్లాగా ఏర్పడిన తర్వాత రెండోసారి ఈ నెల ఏడో తేదీ నుంచి పదో తేదీ వరకు నాలుగు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లూరి సతీష్‌కుమార్, సర్పంచి రావు ప్రవీణ సుధాకర్, తహాశీల్దార్ జోవహార్ బాజీ, ఎంపిడిఒ చాగంటి పద్మావతిదేవి, ఆర్‌డిఒ (ఫెస్టివల్ ఆఫీసర్) వై.భవానీశంకరి, డిఎస్‌పి జి.లక్ష్మయ్య, సిఐ రామకృష్ణ, ఎస్ఐ పి.వాసు పర్యవేక్షణలో యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. యాత్రికుల కోసం పలు దుకణాలు, వినోదం కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.



ముసునూరు : ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

బలివేకు 20 ప్రత్యేక బస్సులు

నూజివీడు రూరల్ : మహాశివరాత్రి సందర్భంగా బలివేకు నూజివీడు ఆర్‌టిసి డిపో నుంచి 20 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పవన్‌కుమార్ బుధవారం తెలిపారు. ఏలూరు నుండి వేల్పుచర్ల మీదుగా బలివేకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ సదుపాయాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

పట్టిసీమ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఉత్సవ కమిటీ ఛైర్మన్ అద్దయ్య

పోలవరం : ఈ నెల ఎనిమిదో తేదీన జరిగే భద్రకాళి సమేత వీర స్వామి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ, ఉత్సవ కమిటీ ఛైర్మన్ అద్దయ్య అన్నారు. పట్టిసీమ రేవు వద్ద శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టిసీమ ఉత్సవాలకు సుమారు రెండు లక్షల మంది యాత్రికులు వచ్చే అవకాశం ఉందన్నారు. వారికి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పైనే ఉందన్నారు. గోదావరి నది ప్రాంతంలో పిండ ప్రదానల వద్ద ఎప్పటికప్పుడు పంచాయతీ కార్మికులు శానిటేషన్ కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ పట్టిసీమ ఉత్సవానికి సంబంధించి జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, తణుకు, రాజమండ్రి నుంచి ప్రత్యేక బస్సులు తిరుగుతాయని తెలిపారు. 420 మంది పోలీసులు, 280 మెడికల్ సిబ్బంది, 270 మంది గజ ఈతగాళ్లు, ఎన్‌డిఆర్ఎఫ్ టీం, ఎస్‌డిఆర్ఎఫ్ టీంలు కూడా ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు. 50 బోట్లు పెట్టామని, ఎప్పటికప్పుడు గోదావరి నదిలో తిరుగుతూ ఉంటారని తెలిపారు. గోదావరి నది ఒడ్డు నుండి పుణ్యక్షేత్రం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర ఇసుక తిన్నెలపై భక్తులు నడవడానికి ఇసుక బస్తాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.శ్రీను, సిఐ మధుబాబు, ఆలయ ఇఒ సంగమేశ్వర శర్మ, ఎంపిపి సుంకర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు వక్తలు అన్నారు. ఎపిజెఎసి అమరావతి మహిళా విభాగం ఏలూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక రెవెన్యూ భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ నిర్మలజ్యోతి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ మంజు భార్గవి, ఎపిఎస్ ఆర్‌టిసి మెడికల్ ఆఫీసర్ ఉదయభాను అతిథులుగా హాజరై మాట్లాడారు. జిల్లా కార్యదర్శి ఎ.ప్రమోద్‌కుమార్ మాట్లాడారు. అనంతరం మహిళా ఉద్యోగులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎపిజెఎసి అమరావతి ఏలూరు జిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్ ఆర్‌విబిటి.సుందరి, కో చైర్‌పర్సన్ యామిని, జనరల్ సెక్రటరీ బి.గీతిక, అసోసియేట్ చైర్‌పర్సన్ శాంతకుమారి, రాష్ట్ర సెక్రెటరీ జి.జ్యోతి పాల్గొన్నారు.

స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో పెదవేగి మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు స్త్రీ సాధికారిక అంశంపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సి.పురుషోత్తం కుమార్, ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ మహిళల అభ్యు న్నతికి వారి రక్షణ కోసం ఎన్నో చట్టాలు రూపొందించినట్లు చెప్పారు. మహిళా కార్మికులకు పురుషులతో సమానంగా వేతనాలు చెల్లించాలని సూచించారు.

చాట్రాయి : వైఎస్ఆర్ క్రాంతి పథం ఆధ్వర్యంలో వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎంపిడిఒ మంగ కుమారి, తహశీల్దార్ మహమ్మద్ అలీ, ఎపిఎం టి.శేఖ ర్, ఎసిడిపిఒ కె.నాగేశ్వ రి, ఎంఇఒ బ్రమా చారి, ఎంఎస్ సెక్రట రీ టి.సరోజిని, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు గాయత్రి దేవి, రమాదేవి, సిసిలు, విఒ సభ్యులు, ఉపాధి హామీ చట్టం ఎపిఒ లక్ష్మీకుమారి, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిహె చ్ఒ జివి.రమ ణ పాల్గొన్నారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

చింతలపూడి : మహిళాభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంభం విజయరాజు అన్నారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద బుధవారం మహిళా దినోత్సవం నిర్వహించారు.

నూజివీడు రూరల్ : పట్టణంలోని వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా సీసీలు, బుక్ కీపర్లు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎపిఎం రాజశేఖర్ మాట్లాడారు.

భీమడోలు : వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ స్వర్ణలత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులను డిఆర్‌డిఎ ఏలూరు ప్రాజెక్టు మేనేజర్ అనిత, భీమడోలు ఎపిఎం సురేష్ ఆధ్వర్యంలో సత్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కలిదిండి

మండలంలోని కోరుకొల్లులో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన భవనాన్ని, రూ.16 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.13 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులను, సిబి కెనాల్ లాకుల వద్ద రూ.10 లక్షలతో పూర్తైన ఎత్తి పోతల పథకాన్ని కైకలూరు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. గ్రామంలో 355 మంది ఇళ్ల స్థల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఎంపిపి చందన ఉమామహేశ్వరరావు, ఎఎంసి ఛైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, సర్పంచులు మసిముక్కు మారుతీప్రసన్న వెంకటేశ్వరరావు, ద్రోణాద్రి నాగలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు అంకెం నరసయ్య, వడుపు రామారావు, నాయకులు కృష్ణ, వలవల ప్రసాద్ పాల్గొన్నారు.

అండగా ఉండండి.. అభివృద్ధి చేస్తా

వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయరాజు

ప్రజాశక్తి - చింతలపూడి

"నేను మీ బిడ్డను, మీ కష్టాలు తెలుసు, మీ కన్నీళ్లు తెలుసు అండగా ఉండండి అభివృద్ధి చేసి చూపిస్తా" అని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంభం విజయరాజు అన్నారు. చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో బుధవారం పరిచయ కార్యక్రమలు నిర్వహించారు. అనంతరం ట్యాక్సీ యూనియన్, భూత్, కన్వీనర్ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలు మొత్తం తెలుసుకున్నానని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు.,

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - భీమడోలు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఉన్నత స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చిందని, నిపుణులైన వైద్యులు సేవలందిస్తున్నారని సూరప్పగూడెం గ్రామ సర్పంచి వెజ్జు బాలాజీ, ఎంపిటిసి సభ్యులు జూనియర్ తెలిపారు. గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇంజేటి నీలిమ ప్రారంభించారు. ప్రసూతి వైద్య నిపుణులు ఎన్.సునీత, జనరల్ వైద్య సేవలను డాక్టర్ కళ్యాణి, ఎముకల సంబంధిత వైద్య సేవలను డాక్టర్ సాయిరాం అందించారు. వీరికి గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సాయం అందించారు. శిబిరంలో 407 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వీరిలో ఎనిమిది మందికి ఉన్నత స్థాయి వైద్యం కోసం సిఫార్సు చేశారు.

ముసునూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద, బడుగు, బలహీనులు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి గ్రామ నాయకులు కంభాల రాంబాబు, మండల మీడియా కన్వీనర్ కంభాల దాసు అన్నారు. మండలంలోని కాట్రేనిపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్యులు షాకినా హివాంజిల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 522 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 54 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో 41 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు.

సచివాలయాల ద్వారా మెరుగైన పాలన

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు అన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కాలనీలతో పాటు పి.అంకంపాలెం, కామయ్యపాలెం పంచాయతీల్లో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లను, ఏలూరు పార్లమెంటరీ ఇన్‌ఛార్జి కారుమూరి సునీల్‌కుమార్, పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తెల్లం రాజ్యలక్ష్మిలతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం పి.అంకంపాలెం, కామయ్య పాలెం, వంకవారిగూడెం, ములగలంపల్లి, స్వర్ణవారిగూడెం గ్రామాల్లో పలుచోట్ల సీసీ రోడ్లకు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం పలువురు గిరిజనులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు.

రైతుల సంక్షేమానికి సొసైటీ కృషి

ప్రజాశక్తి - టి.నరసాపురం

రైతుల సంక్షేమానికి సొసైటీ సహకారం అందిస్తుందని కె.జగ్గవరం సొసైటీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి మధు అన్నారు. స్థానిక సహకార సంఘం ఆవరణలో మధు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన గుమ్మస్తా కృష్ణారావు దంపతులను సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సొసైటీ మాజీ అధ్యక్షులు 40 ఏళ్లపాటు సొసైటీకి సేవలందించి ఇటీవల మృతి చెందడంతో ఆయన కోరిక మేకు వెలిది కృష్ణమూర్తి కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. రైతులు, సంఘ సభ్యుల సహకారంతో సొసైటీ అభివృద్ధిలో ముందుందన్నారు. రైతులకు రూ.49 కోట్ల రుణాలు అందించామని, రూ.4 కోట్లు డిపాజిట్లు ఉన్నాయని చెప్పారు. వ్యాపార విస్తరణతోనే సంఘం అభివృద్ధి సాధిస్తుందన్నారు. రైతుల అవసరాల మేరకు ఎమ్‌టి గోదాము వంటి సౌకర్యాలు కల్పించామని, త్వరలో అల్లంచర్ల రాజుపాలెంలో ఎమ్‌టి గోదాము, వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళికలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలు నిల్వ ఉంచేందుకు గోదాములు అందుబాటులో ఉన్నాయని, రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సన్ వంటిపల్లి వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, బి.జగ్గారావు, సిఇఒ తనగాల వీర వెంకయ్య, సర్పంచి గుండె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వాసిరెడ్డి మధు

సహకార సంఘం అభివృద్ధికి కృషి

మధ్యాహ్నపువారిగూడెం సొసైటీ ఛైర్‌పర్సన్ రాంబాబు

ప్రజాశక్తి - టి.నరసాపురం



మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ రాంబాబు

సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని మధ్యాహ్నపువారిగూడెం సొసైటీ ఛైర్‌పర్సన్ దాసరి రాంబాబు అన్నారు. సొసైటీ ఆవరణలో బుధవారం సంఘ మహాజన సభ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాంబాబు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి సొసైటీ సహకారం అందిస్తుందన్నారు. రైతుల అవసరాల మేరకు తిరుమలదేవిపేటలో ఎంఎస్‌సి గోడౌన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పర్సన్లు తమ్మిశెట్టి శ్రీను, తాడేపల్లి నాగ వెంకట సత్యనారాయణ, సిఇఒ జి.బుజంగరావు, బసవరాజు, వరికూటి సత్యనారాయణ, బండ్రెడ్డి వెంకట రామారావు, వెంకటరత్నారావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందని మధ్యాహ్నపువారిగూడెం సొసైటీ ఛైర్‌పర్సన్ దాసరి రాంబాబు అన్నారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమ ఆసుపత్రి వైద్య బృందంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణురాలు శిరీష 55 మంది నేత్ర సమస్యలతో బాధపడేవారికి వైద్య పరీక్షలు నిర్వహించి 45 మందికి కళ్ళజోళ్లు, ముగ్గురు వ్యక్తులకు ఆపరేషన్లకు సిఫార్సు చేసారని ఆయన తెలిపారు. కళ్ళజోళ్లు మధ్యాహ్నపు వారి గూడెం సొసైటీ ఆర్థిక సహాయంతో ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఉచిత సౌకర్యాలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్సన్లు తమ్మిశెట్టి శ్రీను, తాడేపల్లి నాగ వెంకట సత్యనారాయణ, సిఇఒ జి.బుజంగరావు, వైద్యాధికారిణి ఆర్.శిరీష, బసవరాజు, వరికూటి సత్య నారాయణ, బండ్రెడ్డి వెంకట రామారావు, కమ్మ వెంకట రత్నారావు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

నగరంలోని జెడ్‌పి సెంటర్ వద్ద బుధవారం సాయంత్రం హెల్మెట్‌పై అవగాహన కోసం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్లపై హెల్మెట్ లేకుండా వెళ్తున్న వాహనదారులను నిలిపి వారితో తల మాదే రక్షణ మాదే హెల్మెట్ ధరించండి ప్రాణాలను రక్షించుకోండి అంటూ స్లోగన్లను చెప్పించారు.

బిసి డిక్లరేషన్‌పై హర్షం

ప్రజాశక్తి - చింతలపూడి

టిడిపి అధినేత చంద్రబాబు బిసి డిక్లరేషన్ చేసిన పథకాలు బిసిలందరికీ వరాలని సాధికార సమితి జిల్లా కన్వీనర్ కొప్పెర్ల నాగరాజు అన్నారు. మండలంలోని ప్రగడవరంలో బిసి సమాఖ్య ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పంచాయతీలో ఉన్న బిసి నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి సొంగ రోషన్‌కుమార్‌ను గెలిపించుకుని బిసిలందరం కూడా రాజకీయంగా, ఆర్థికంగా, చదువుపరంగా అన్ని రంగాల్లో కూడా ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు కొనకల్ల వీర్రాజు, తిమ్మిరెడ్డిపల్లి మాజీ ప్రెసిడెంట్ చిలక బత్తుల మోహన్‌రావు, నారా లోకేష్, యువజన ఫౌండేషన్ కార్యదర్శి చక్రపు మారేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీ కోర్టు వారి పత్రికా ప్రకటన

In the Court of the Principal Jr Civil Judge Tanuku
O.S.No.322/22

Between :
UBI (Erstwhile Andhra Bank) Rep by its Sr Manager Relangi Branch ...Plaintiff
And
1. Vemula Krishna, S/o Venkata Ratnam, D.No.21-6-7, Yedla Bazar, W.No.14, Palakollu (M), W.G.Dist, AP.
2.Vemula Vardhana Rao, S/o Chiranjeevi, Door. No.4-105, Gaggiparru (V), Kontheru (P), Yelamanchili (M), W.G.Dist ...Defendents

పై నంబరు గ్రంధంలో వాది మీ పై బ్యాంక్ లోను రికవరీ నిమిత్తం పై దావా చేసినారని అందులో ప్రతివాదులయిన మీరు అనేక సార్లు శ్రీ కోర్టు వారు మీకు కోర్టు ద్వారాను, తపాల ద్వారాను మీకు పంపించిన దావా సమన్లు మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోకుండా కాలయాపన చేసిన కారణంగా సదరు శ్రీకోర్టు వారు యిందు మూలముగా సదరు దావా సమన్లను యీ పత్రికా ప్రకటన ద్వారా దావా సమన్లు ఆర్డరు చేసినందున సదరు ఈ ప్రకటన వేసిన నాటినుండి 30 రోజులలో మీరు వ్యక్తిగతముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు హాజరు కావలెనని, లేనిచో పై నెంబరు గ్రంథంలో మీకు పరోక్షముగా శ్రీకోర్టువారు ఆర్డరు చేయుదురనియిందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాది తరపు అడ్వకేట్
E.S.V.B.Madhavi
Panel Advocate, Bhimavaram.

పాస్‌పోర్టు పోయినది

GODI PINKEY అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది.23-02-2007న G1195116 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరుచేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ది.28-02-2024 మా ఇంటి నుండి నరసాపురం టౌన్, మెయిన్‌రోడ్డుకు వెళ్లునప్పుడు నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

GODI PINKEY
W/o. Godi Sridhar
D.No. 8-20, Pedapeta, Kopparru Post
Narasapuram Mandal, W.G.Dt. A.P.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 376/2023

బిట్వీన్:
కొప్పుల శ్రీనివాసు -వాది
మరియు
మణిపూరి సత్యనారాయణ -ప్రతివాది

ప్రతివాది:
మణిపూరి సత్యనారాయణ, S/o. రాము, డోరు నెం. 9-2-41, శివాలయం వీధి, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, ప॥గో॥జిల్లా - 534101, సెల్: 9494343886.

పై నెంబరు గ్రంథంలో శ్రీ కోర్టు ద్వారా ప్రతివాదికి సమన్లు పంపించినప్పటికి అవి తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వులు ప్రకారం ది. **12-03-2024**వ తేదీన ఉదీన **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

అద్దంకి విజయరత్నం
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ది.6-3-2024 సెల్: 9290188928

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 375/2023

బిట్వీన్:
అంకం రమణ -వాది
మరియు
మణిపూరి మాణిక్యం -ప్రతివాది

ప్రతివాది:
మణిపూరి మాణిక్యం, W/o. సత్యనారాయణ, డోరు నెం. 9-2-41, శివాలయం వీధి, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, ప॥గో॥జిల్లా - 534101, సెల్: 9494343886.

పై నెంబరు గ్రంథంలో శ్రీ కోర్టు ద్వారా ప్రతివాదికి సమన్లు పంపించినప్పటికి అవి తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వులు ప్రకారం ది. **29-04-2024**వ తేదీన ఉదీన **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

అద్దంకి విజయరత్నం
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ది.6-3-2024 సెల్: 9290188928

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE [SENIOR DIVISION] ELURU
E.P.NO.24/2023
O.S.NO.437/2015

Between:
Surattu Srinivasa Rao ..*Decree-Holder*
VS
Puli Gopala Rao ...*JUDGEMENT-DEBTOR*

AUCTION PUBLICATION

WHEREAS the DHR obtained decree against the JDR above named and brought the below mentioned EP schedule property to sale in the above Execution petition.

WHERE AS the Honourable IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE [SEINOR DIVISION] ELURU fixed the date on 27..03..24 for the sale of the schedule property by public auction in the court, by ordering publication of the sale for notice to the intending bidders in order to participate in the auction.

TAKE NOTICE that the persons who intended to participate in the auction for purchase of the schedule mentioned property can appear before the Honorable court on **27-03-2024 at 10-30 AM** on words and participate in auction. The intended bidders are also brought Adhar cards and produce the same at the time of participating the Auction.

SCHEDULE

West Godavari District, Jalipudi Village, Eluru Mandal, Eluru Sub-Registry, D.No.1-127C Three Danyapukottu situated in an extent of 54 square yards in R.S.No.60 bounded by:
EAST: Surattu Jagan Vijayalakshmi gari Rakapokala Dari. **SOUTH:** Property belongs to Puli Suryanarayana. **WEST:** Puli Suryanarayana gari sandu Dari. **NORTH:** joint Nadaka Dari.

Within the said boundaries Three Danyapukottu situated in an extent of 54 square yards with all easementary rights.

DHR value Rs. 2,00,000/-
Amine Value Rs. 5,40,000/-
JDR Value -Nil-

DEVULAPALLI SREE RAM
Eluru, **D.KRISHNA SASTRY**
Dt. 01-03-2024 Advocates for DHR

TADEPALLIGUDEM MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE

Roc. No.2422/E1/2023-24 **Dated.06-03-2024**

Sl. No.	Name of the Work	Name of the Grant	Estimate Value (Rs. in Lakhs)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1	Civil, Water supply and Electrical works-3 Nos 3	General Funds	48.30	07-03-2024	11-03-2024

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit web site http://tender.apeprocurement.gov.in

Sd/- **COMMISSIONER**
TADEPALLIGUDEM MUNICIPALITY